


# సూర్య

www.suryaa.com

18 వ వసంతంలోకి

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం 27 నవంబరు 2024


# ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

## కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి వెంటనే డబ్బులు పడేందుకు ఏర్పాటు చేయాల : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలి, తో కలిసి న్యూఢిల్లీ నుండి రాష్ట్రంలోని మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,



జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, కేంద్రాలలో గన్ని సంచులు, ప్యాడి క్లీనర్స్, అందుబాటులో ఉంచుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి రైతులకు వెంటవెంటనే డబ్బులు పడే విధంగా సంబంధిత జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు, సన్న రకం కు బోనస్ డబ్బులు వెంటనే మంజూరు చేయాలన్నారు, మహబూబ్



నగర్ రైతు సదస్సు లోపు రైతులందరికీ వారి వారి ఖాతాలలో ధాన్యం కొనుగోలు డబ్బులు పడేలా ఆర్థిక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై రైతులకు అందిస్తున్న సౌకర్యాల గురించి ప్రజలకు చేరే విధంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు, ఈ వీడియో కాన్ఫరెన్స్లో ఆన్లైన్ ద్వారా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి, పౌరసరఫరాల కమిషనర్ చౌహాన్, తదితరులు పాల్గొని ధాన్యం కొనుగోళ్లపై సూచనలు జారీ చేశారు, జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ నుండి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, పి డి, డి ఆర్ డి ఓ జ్యోతి, సంబంధిత జిల్లా అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# అందోల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే నా ధ్యేయం

## : వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



పుల్కల్మేజర్ న్యూస్బీ పుల్కల్ మండల పరిధిలోని కోడూరు గ్రామంలో4.69 కోట్లతో బీటి రోడ్డు , కోడూరు నుండి బొమ్మరెగూడెం మీదుగా కొండారెడ్డిపల్లి చౌరస్తా వరకు బీటీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందోల్ నియోజకవర్గంను తెలంగాణ జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని, అలాగే పరిశ్రమలు స్థాపించి స్థానిక నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తానని మంత్రి దామోదర్ హామీ ఇచ్చారు. ఇప్పటికే నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశామని రైతుల కోసం 169 కోట్లతో త్వరలో కెనాల్ కాల్వ సిసి పనులు శంకుస్థాపన చేస్తామని పుల్కల్ మండల కేంద్రంలో త్వరలో ఆరు పడకల ఆసుపత్రిని ప్రారంభోత్సవం చేస్తానని తెలిపారు వచ్చే నాలుగు సంవత్సరాల లో నియోజకవర్గ దశ మారుతుందని ప్రజలను ఉద్దేశించి మంత్రి ప్రకటించారు. ఇప్పటికే నియోజకవర్గం విద్య హబ్బుగా మారిందని, రాబోయే కాలంలో పారిశ్రామిక హబ్బు గా మారుతుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్గ్ చంద్రశేఖర్, ఆర్డీవో పాండు, తాసిల్దార్ కృష్ణ, ఆర్ అండ్ బి డిప్యూటీ రవీందర్, పి ఆర్ ఏ ఈ శశికుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుర్గారెడ్డి, లక్ష్మారెడ్డి, గోవర్ధన్, అంజయ్య, బోయిని శ్రీనివాస్, ఆత్మారి రవీందర్, మాజీ ఎంపీటీసీ దుర్గయ్య, ఉదయ్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, ఇమ్రాన్, దామోదర్, ఫక్రుద్దీన్ గణపతి, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్య దినోత్సవం ప్రజాస్వామ్యం పట్ల అవగాహన పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది : మెదక్ జిల్లా కలెక్టర్



మిగతా 4లో

# ఘనంగా రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం : జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



మిగతా 4లో


## సూర్య

www.suryaa.com

## విలేకరులు కావలెను

ఈ క్రింది జోన్‌లలో పనిచేయుటకు విలేకరులు కావలెను. వార్తా సేకరణలో అనుభవం, వార్తా రచనపై ఆసక్తి, ప్రజా సమస్యలపై అవగాహన, చొరవవున్న యువకులకు ప్రాధాన్యం ఇవ్వబడును.

### కావలసిన సెంటర్లు

సిద్దిపేట, అర్బన్, నారాయణ్‌రావు పేట, తొగుట, రాయపోల్, దౌల్తాబాద్, జగదేవ్ పూర్, ములుగు, వర్గల్, దూల్మిట్ట, అక్కన్నపేట, హుస్నాబాద్

ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించవలసిన ఫోన్ నెం.

8985995471/9949922815

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# శ్రీ గౌరీ నీలకంఠేశ్వరాలయంలో సామూహిక కుంకుమార్చనలు

సిద్దిపేట:మేజర్ న్యూస్: పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని సామూహిక కుంకుమార్చన కార్యక్రమం చేపట్టామని తెలిపారు గుండ్ల యోగీశ్వర్.సిద్దిపేట పట్టణంలోని స్థానిక శ్రీ గౌరీ నీల కంఠేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసం చివరి మంగళవారం పురస్కరించుకొని మంగళవారం సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో దాదాపుగా రెండు వందలకు పైగా మహిళా భక్తులు పాల్గొని భక్తి శ్రద్ధలతో శ్రీ గౌరీ దేవి పూజలో తరించారని తెలిపారు నీలకంఠ సమాజం అధ్యక్షులు గుండ్ల యోగీశ్వర్,ప్రధాన కార్యదర్శి అబ్బతిని సురేష్ లు.ఈ సందర్భంగా సమాజం అధ్యక్షులు గుండ్ల యోగీశ్వర్ మాట్లాడుతూ పట్టణంలోని యావత్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలనే సంకల్పంతో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని తలపెట్టామని అమ్మవారి దయతో అందరికీ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సిద్ధించాలని కోరుకున్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో నీల కంఠ సమాజం ప్రచార



కార్యదర్శి కడవేర్గు రాజు,ఉపాధ్యక్షులు జనార్దన్,రామచంద్రం,కడవేర్గు యాదగిరి,బోడ రామచంద్రం, భాస్కర్ అప్పయ్య గారి సుధాకర్, భూమయ్య,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.మహిళా విభాగం అధ్యక్షురాలు కడవేర్గు భారతి, మాధవి,మంజుల మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో దేనినైనా సాధించగలం

## 76వ ఎన్ సీసీ దినోత్సవంలో గీతం ప్రోవీసీ ప్రొఫెసర్ డీ ఎస్ రావు ఉద్బోధ




పటాన్ చెరు మేజర్ న్యూస్...క్రమశిక్షణతో కూడిన దేశంలో మనం ఏ మైలురాయినైనా అధిగమించగలమని గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు ఉద్బోధించారు. జాతీయ క్యాడెట్ కార్ప్స్ (ఎన్ సీసీ) 76వ వ్యవస్థాపక దినోత్సవాన్ని మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్ రావు మాట్లాడుతూ, ఎన్ సీసీ నినాదమైన ఐక్యత, క్రమశిక్షణతో క్యాడెట్లు ప్రతి అంశంలో రాణించగలుగుతారని, ఎందుకంటే వారు క్రమశిక్షణ, కష్టపడి పనిచేయడం వంటి లక్షణాలను కలిగి ఉంటారన్నారు. ఈ క్రమశిక్షణ వారి జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి బలం, ధైర్యం, ఓర్పును అందిస్తాయని చెప్పారు.మనదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు కృషి చేస్తున్నందున, తక్కువ తలసరి ఆదాయం సవాలు పరిష్కరించే దిశగా ఎన్ సీసీ క్యాడెట్లు తాము సమకూర్చుకున్న జ్ఞానంతో కృషిచేయాలని, పౌరుల జీవన ప్రమాణాలను పెంపొందించాలని ప్రొఫెసర్ రావు పిలుపునిచ్చారు. ఎన్ సీసీ క్యాడెట్ గా తన అనుభవాలు, క్యాంపు, అక్కడి భోజన వసతి సౌకర్యాలను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసుకున్నారు.ముందుగా, ఈ వేడుకలు ఎన్ సీసీ జెండా వందనంతో పాటు క్యాడెట్ల ఖచ్చితత్వం, క్రమశిక్షణ, అంకితభావాన్ని ప్రదర్శించే కవాతుతో ప్రారంభమయ్యాయి. దీని తర్వాత పర్యావరణ ప్రాముఖ్యతను చాటిచెప్పేలా కొన్ని మొక్కలను నాటారు. ఈ ఉ



త్సవాలలో ఆధునిక సృజనాత్మకతతో గొప్ప సంప్రదాయాలను మిళితం చేసి ప్రేక్షకులను కట్టిపడేసే ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలు కూడా ఉన్నాయి.నేపాల్లో జరిగిన ఎన్ సీసీ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్ (వైఎల్ పీ)లో పాల్గొన్న గీతం విద్యార్థిని, క్యాడెట్ అండర్ ఆఫీసర్ మహిత కొండూరిని ప్రొఫెసర్ రావు సత్కరించి. ఒక కోటు, మొక్కను అందజేశారు.ఆమె, తన ప్రతిస్పందనలో నేపాల్ కు తన ప్రయాణం, అక్కడ రోజువారీ నిర్వహించిన సాహసోపేతమైన కార్యక్రమాలను వివరించడంతో పాటు, ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఎన్ సీసీ క్యాడెట్ ప్రధాన లక్షణాలను జూనియర్ అండర్ ఆఫీసర్ అబ్దుల్ హదీ షరీఫ్ వివరించగా, క్యాడెట్ సంహిత వందన సమర్పణ చేశారు.ఈ వేడుకలలో గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్పోర్ట్స్ డిప్యూటీ డైరెక్టర్ ఎం.నారాయణరావు చౌదరి, ఎన్ సీసీ కేర్ టేకర్ ఆఫీసర్ ఎస్.అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సాత్విక పుట్టినరోజు సందర్భంగా ఉచిత వైద్య శిబిరం

రామాయంపేట మేజర్ న్యూస్: బసన్నపల్లి మల్లేశం కుమార్తె సాత్విక పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం రామాయంపేట తహసిల్దార్ రజిని చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రజల నివాసాల వద్ద ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆమె తెలిపారు. ఈ వైద్య శిబిరంలో సుమారుగా 200 మంది పరీక్షలు చేసుకున్నారు. వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. అవసరమైన వారికి హైదరాబాదులోని మల్లారెడ్డి హాస్పిటల్ లో ఎలాంటి రుసుము లేకుండా ఆపరేషన్ లు, ఇతర వైద్య సేవలు అందించడం జరుగుతుందని ఆసుపత్రి ప్రతినిధి మహమూద్ తెలిపారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ వైద్య శిబిరానికి సహకరించిన మల్ల రెడ్డి హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ భవాని, డాక్టర్ మృదుల, వైద్య బృందం అరుణ, ప్రశాంతి, ప్రియా, నాగప్ప, స్థానిక నాయకులు దేవుని రాజు, పోచమ్మ ఐలయ్య, ఎర్రగొల్ల చిన్న రాములు, భూమ




మల్లేశం, దాకి సిద్ధ రాములు, పుట్టి సిద్ధ రాములు, పోచమ్మల పోచయ్య, పల్లె రాజు, ఎర్రగొల్ల మహేష్, పోచమ్మల మహేష్, దేవుని పవన్ కుమార్, పోచముల ప్రశాంత్, చల్మెడ శ్రీకాంత్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగానికి 75 ఏళ్ళు



చిన్నకోడూరు, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మండలంలోని ఇబ్రహీంనగర్ తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. భారత దేశంకు 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదింపబడి.. కుల,మత,విద్వేషాలకు తావు లేకుండా దేశ ప్రజలందరికి న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వాలను రాజ్యాంగం కల్పించిన అంశాలపై విద్యార్థులకు అవగాహణ కల్పిస్తూ..చిత్ర లేఖనం, వ్యాస రచన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తూప్రాన్ లో ఈ నెల 28న దుకాణ సముదాయాలకు బహిరంగ వేలం పాట మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి



తూప్రాన్ మేజర్ న్యూస్: తూప్రాన్ మున్సిపల్ లోని దుకాణ సముదాయాలకు ఈ నెల 28న బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు కమీషనర్ గణేష్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని పాత పుర పాలక కార్యాలయం వద్దనున్న 5 దుకాణాలకు, మోర్ సూపర్ మార్కెట్ ఎదురుగా ఉన్న 400 గజాల ఖాళీ స్థలానికి కిరాయికి, వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఈ నెల 27 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. ఆసక్తి ఉన్న వారు ముందుగా పాత పురపాలక కార్యాలయం ప్రక్కన ఉన్న షాప్ లకు రూ.1లక్ష రూపాయల డిడి కమీషనర్ పేరు పైన తీసుకొని పురపాలిక కార్యాలయంలో దరఖాస్తు వెంట జత చేసి ఇవ్వగలరు మరియు మోర్ సూపర్ మార్కెట్ ఎదురుగా వున్న 400గజాల ఖాళీ స్థలానికి రూ. 2లక్షలు రూపాయల డిడి కమీషనర్ పేరు పైన తీసుకొని పురపాలిక కార్యాలయంలో దరఖాస్తు వెంట జత చేసి ఇవ్వగలరు. మున్సిపల్ కమిషనర్ తెలిపారు,

## దానంపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన



చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల మండలం దానంపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేసారు ఇందులో భాగంగా గ్రామంలో లైబ్రరీ బిల్డింగ్, నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనం, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమం లో అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీకి భూమి పూజ

### -సీసీ రోడ్డుకు భూమి పూజ

### - ప్రత్యేక అధికారి ఎంపీడీవో శేషాద్రి



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం గుండెడు పల్లి గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ శ్రీలత రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి కలిసి భూమి పూజ నిర్వహించారు, మంగళవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో మన ఊరిలో పనుల జాతర అనే కార్యక్రమం భాగంగా తూప్రాన్ మండలం లోని అన్నీ గ్రామాలలో పశువుల పాకలు, అజోలా నిర్మానాలు, నాడెపు మరియు కంపోస్ట్ పిట్స్, నీటి నిల్వ గుంతలు మీదలైన పనులకు మార్కింంగ్ ఇచ్చి ప్రారంభించాడం జరిగింది, ఇమాంపూర్ గ్రామంలో పశువుల పాక నిర్మానికి కొబ్బరి కాయ కొట్టి నిర్మాణం తొందరగా పూర్తి చేయాలని తెలియాచేశారు గుండరెడ్డిపల్లి గ్రామంలో గ్రామం ప్రత్యేక అధికారి ఎంపీడీఓ శేషాద్రి గ్రామపంచాయితీ నూతన భవనానికి మరియు సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేపట్టారు, కార్యక్రమంలోపంఛాయాత్ రాజ్ ఏఈ మధు సుధన్ పంచాయతీ కార్యదర్శి మహేశ్వరీ గ్రామ గ్రామస్తులు నాయకులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు,

# ఆగమాగంగా 13వ వార్డులో సీసీ రోడ్డు పనులు

-అభివృద్ధి పనులని చెప్పుకుంటూ పేద ప్రజలను మోసం -పాత సీసీ రోడ్డుపై కొత్త సీసీ రోడ్డు -ఇదెక్కడి దారుణం ?
-ఉన్న ఇండ్లు సీసీ రోడ్లో మునిగిపోతున్నాయి -కాంగ్రెస్ నాయకుడు రవీందర్ గుప్తాదే 13వ వార్డులో ఏం పని సతుల స్థానంలో పతుల పెత్తనం -సూర్య నగర్ కాలనీలో ఆయనదే ఇష్టారాజ్యం -ఇంటి ముందు ఉన్న అరుగులు తొలగించమని చెప్పలేదన్న పీఆర్ ఏఈ
-మున్సిపాలిటీ నుండి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా జేసీబీతో తొలగించడం దురదృష్టకరం



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీలోని 13వ వార్డులో అభివృద్ధి పనులు పేరు చెప్పుకుంటే ఇష్టారాజ్యంగా ముందుచూపు లేకుండా ప్రజాధనం వృథాకు పాల్పడుతున్న కాంగ్రెస్ నాయకుడు రవీందర్ గుప్తా. ఆయన కనుసన్నల్లోనే అంతా జరుగుతోంది. సూర్య నగర్ కాలనీలో పాత సీసీ రోడ్డు డ్యామేజ్ అయింది. కాగా, పాత సీసీ రోడ్డు మొత్తం తొలగించి, కొత్త సీసీ రోడ్డు వేయాల్సి ఉండగా, పాత సీసీ రోడ్డుపైనే కొత్త కొత్త సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్నారు.

ఇదెక్కడి న్యాయం?

పూర్తిగా పాత సీసీ రోడ్డు ను పూర్తిగా తొలగించి, కొత్త సీసీ రోడ్డు వేసినట్లయితే రోడ్డు డ్యామేజ్ కాకుండా ఉంటుంది, కానీ వారి స్వలాభం, కమీషన్ల కోసం పాత సీసీ రోడ్డు పైన కొత్త సీసీ రోడ్డు వేస్తున్నారు. ఇదే విషయమై మున్సిపల్ కమిషనర్ వివరణ కోరగా, సీసీ రోడ్డు పనులకు మున్సిపల్ ఫండ్స్ తో సంబంధం లేదని తెలిపారు. పాత సీసీ రోడ్డుపైన కొత్త సీసీ రోడ్ వేయడం మంచిదా అని పంచాయితీ రాజ్ ఏఈని అడుగితే ఎవరికి తోచిన విధంగా వారు సమాధానాలు చెప్తున్నారు. గతంలో పని చేసిన ఏఈలను అడిగితే పాత సీసీ ని పూర్తిగా తొలగించిన తర్వాతే కొత్త సీసీ వేయాలని తెలిపారు. 13వ వార్డ్ కౌన్సిలర్ స్వయానా వైస్ చైర్మన్ నందాల



శ్రీనివాస్ ను అడిగగా పాత సీసీ రోడ్డుపైనే కొత్త సీసీ రోడ్డు వేస్తాం మీరు ఏమి చేసుకుంటారో చేసుకోండి అని బదులిస్తున్నారు. ఈ వార్డుకు సంబంధం లేని వ్యక్తి రవీందర్ గుప్తా అనే వ్యక్తి అంతా మా ఇష్టం, కావాలంటే మీ ఇంటి ముందు సీసీ రోడ్డు వేయకుండా వదిలేస్తాం, అప్పుడు మీకు తెలుస్తుంది అంటూ కాలనీవాసులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడు. అదే తాజా మాజీ చైర్మెన్ రాఘవేందర్ సమస్యను చిటికెలో పరిష్కరించేవాడు. తూప్రాన్ మున్సిపాలిటీలో దాదాపు 90 శాతం పైన పనులు గత చైర్మన్ హయాంలో చేసినవే. మరి కొత్త ఛైర్మెన్ జ్యోతి కృష్ణ మౌనం వీడి, సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఇదే విషయమై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు కూడా చేయడం జరిగింది. కాబట్టి, ఇప్పటికైనా అధికారులు స్పందించి, పాత సీసీ రోడ్డును పూర్తిగా తొలగించి కొత్త సీసీ రోడ్డు వేయాలని కాలనీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# భారత రాజ్యాంగ రక్షణ ద్వారానే మానవ మనుగడ : బోయిని సదన్ మహరాజ్



సిద్దిపేట:మేజర్ న్యూస్: ప్రజలందరూ భారత రాజ్యాంగ రక్షణ ఆర్మీగా ఏర్పడాల్సిన అవసరం ఉందన్నారు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బోయిని సదన్ మహరాజ్.మంగళవారం ధర్మ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి 75వ భారత రాజ్యాంగ దినోత్సవ కా ర్య క్ర మా న్ని నిర్వహించారు.అనంతరం జిల్లా అధ్యక్షులు బోయిని సదన్ మహరాజ్ మాట్లాడుతూ రెండు వేల సంవత్సరాల అంధకారం తర్వాత ఈ దేశ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు బాబాసాహెబ్ అంబేద్కర్ రెండు సంవత్సరాల పదకొండు నెలలు నిర్విరామంగా కృషి చేసి భారత రాజ్యాంగాన్ని రచించగా ఆ భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ లో 1949 నవంబర్ 26న ఆమోదింప జేసిన సందర్భంగా భారత ప్రజల జీవితాల్లో చెరగని ముద్రను వేసిందన్నారు.భారత రాజ్యాంగం ద్వారా ఈ దేశ ప్రజల మౌలిక జీవితాల్లో మార్పు కలిగి ప్రజలు మాన,మర్యాదల్ని,గౌరవాన్ని పొందుతూ జీవిస్తున్న ఈ సందర్భంలో భారత రాజ్యాంగం ఆమోదించబడి 75 సంవత్సరాల సుదీర్ఘకాలం పూర్తయిన తర్వాత ఈనాటి పాలకవర్గాలు,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగాన్ని మార్చాలని భారత రాజ్యాంగాన్ని తీసేయాలని కుట్రపూరితంగా పాలసీ విధానాలు తీసుకొస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంలో భారత రాజ్యాంగం వల్ల లబ్ధి పొందిన ఈ దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకొని భారత రాజ్యాంగ రక్షణ దళంగా పనిచేస్తూ రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే ప్రజాస్వామ్యానికి మనుగడ,ప్రజల జీవితానికి వికాసం కలుగుతుందని చెప్పారు.కాబట్టి భారత రాజ్యాంగ రక్షణ ఆర్మీగా ప్రజలందరూ మారాలని అందుకు ధర్మసమాజ్ పార్టీ ముందుండి నడుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రవిబాబు,జిల్లా ఉపాధ్యక్షులు చందు,జిల్లా నాయకులు డిబి రాజు,అనిల్,యాదగిరి,ప్రసన్న, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# జీరో టిలేజ్ విధానంలో మొక్క జొన్న సాగు చేయాలి :మండల వ్యవసాయ అధికారి సత్యాన్వేష్

రైతుల పొలాల పరిశీలన - తేలిక పాటి తడులు ఇవ్వాలి - వరుస వరుసకు 60 సెంటీ మీటర్ల దూరం ఉండాలి - మొక్క మొక్కకు 20 సెంటి మీటర్ల దూరం ఉండాలి

అక్బర్ పేట/ భూంపల్లి, మేజర్ న్యూస్ : మొక్కజొన్న సాగు. యాసంగిలో వరికి బదులుగా మొక్కజొన్నని జీరో టిలేజ్ విధానంలో సాగు చేయడం వల్ల పెట్టుబడి ఖర్చు తగ్గించుకొని అధిక దిగుబడులను రైతులు పొందవచ్చునని వ్యవసాయ అధికారి సత్యాన్వేష్ అన్నారు. మంగళ వారం రోజున మండలంలోని న్న నిజాంపేట్ గ్రామంలో జీరో టిలేజ్ విధానంలో సాగు చేస్తున్న రైతులు దుర్గేష్, కనకయ్య పొలాలను పరిశీలించారు.వరి పంట కోసిన తర్వాత తదుపరి పంటకు దున్నడం లేకుండా మొక్కజొన్నని విత్తుకోవడం వల్ల రైతు దున్నకం యొక్క ఖర్చును మిగులుచుకోవచ్చు అలాగే వరి కోసిన తర్వాత నేలలోని తేమ శాతంతో తక్కువ నీటి తడులు ఉ పయోగించి అధిక దిగుబడులు పొందవచ్చునని అన్నారు.వరి కోసిన తర్వాత నేలలో తగినంత తేమ లేకపోతే తేలికపాటి తడులు ఇచ్చి మొక్కజొన్నను ఎత్తుకోవాలన్నారు. ప్రతి వరుసకు మధ్య 60 సెంటీమీటర్ల దూరము ప్రతి మొక్కకు మధ్య 20 సెంటీమీటర్ల దూరం ఉండేట్లు విత్తుకోవాలన్నారు. ఈ విధానంలో భూమి దున్నడం ఉండకపోవడం వల్ల ఎక్కువ కలుపు వచ్చే అవకాశం ఉందనీ, దీని నివారణకు ఒక కిలో అట్రజిన్ 50 శాతం పొడిమందును 200 లీటర్ల నీటిలో కలిపి విత్తిన 48 గంటలలోపు నేలంతా



బాగా తడిసేటట్టు పిచికారి చేసుకోవాలనీ సూచించారు. 15 నుండి 20 రోజుల వ్యవధిలో కలుపు బాగా ఉంటే మరి ఒక సారి కలుపు మందును పిచికారి చేసుకోవాలన్నారు. ఒకవేళ వరి దుబ్బులు చిగురు వేసినట్లయితే పరాక్వాట్ ఒక లీటర్ 200 లీటర్ల నీటిలో కలిపి వి త్తేముందు లేదా విత్తిన వెంటనే పిచికారి చేసుకోవాలనీ తెలిపారు.ముఖ్యంగా ఈ దశలలో అనగా మొక్కమోకాళ్ళ ఎత్తు వచ్చిన తర్వాత, పూత పూసే సమయంలో గింజ పాలు పోసుకునే సమయంలో నీటి తడులను ఇచ్చుకోవాలనీ అన్నారు.

# ప్రభుత్వ దవాఖానను సందర్శించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక (ఆర్ సి) సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం ఈరోజున ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సందర్శించి అక్కడికి వచ్చిన పేషెంట్లతో మాట్లాడారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విషయం ఎక్కడ కూడా ఇబ్బంది కాకుండా మెరుగైన వైద్యం అందించాలని. తెలంగాణ మెడికల్ కమిషనర్ తో ఫోన్లో మాట్లాడి దుబ్బాక ప్రభుత్వ హాస్పిటల్ కావలసిన కొన్ని పరికరాలు డాక్టర్లను త్వరగా ఏర్పాటు చేసి సూపర్నెంట్ డాక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇక్కడ సాని టీజర్ పేషెంట్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆయా ఏజెన్సీలకు ఆదేశాలు జారీచేశారు.

# ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా బతకాలి



రామాయంపేట మేజర్ న్యూస్ : ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా బతకాలని రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హిమ జ్యోతి చెప్పారు. మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కళాశాలలో పనిచేసే రాజనీతి శాస్త్రం లెక్చరర్ శ్రీశైలం ను శాలువాలతో సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం ఏర్పడిందని చెప్పారు. ఇట్టి రాజ్యాంగం ద్వారా ప్రతి ఒకరికి స్వేచ్ఛ హక్కు లభించిందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బాలా గౌడ్ కళాశాల అధ్యాపకులు సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనారోగ్యానికి గురైన ఆర్ టి సి డ్రైవర్ కు తోటి ఆర్టీసీ ఉద్యోగుల సాయం

# డి ఎం చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేత



దుబ్బాక (ఆర్ సి) సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక ఆర్టీసీ డిపోలో డ్రైవర్ గా పనిచేస్తూ రెండేళ్ల క్రితం అనారోగ్యానికి గురైన అస్లం అనే డ్రైవర్ కు సాటి ఉద్యోగులు తమ వంతుగా సాయం అందించారు. ఈ మొత్తాన్ని సిద్దిపేట డిపో మేనేజర్ వై. సుఖేందర్ రెడ్డి చేతుల మీదుగా డ్రైవర్ అస్లామ్ కు అందించారు. అనారోగ్యం కారణంగా ఉద్యోగానికి దూరమైన డ్రైవర్ అస్లామ్ దీనస్థితిని తెలుసుకున్న దుబ్బాక డిపోకు చెందిన కార్మికులు కొందరు తమవంతుగా నగదు వస్తువుల రూపంలో సహాయం ప్రకటించారు. ఇందులో రూ. 8100/- నగదు, 12600/రూపాయల విలువైన నిత్యావసర వస్తువులను అస్లామ్ కు, వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సుఖేందర్ రెడ్డి తో పాటు, సిద్దిపేట డిపో చీఫ్ ఇన్ స్పెక్టర్ మహేశ్వరి దుబ్బాక డిపో ఇన్చార్జి కనక లక్ష్మీ, టి ఐ -3 లింగం గౌడ్ తదితరులు ఉ న్నారు.

# పజాస్వామ్య దినోత్సవం ....ప్రజాస్వామ్యం పట్ల అవగాహన పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది : మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

- ప్రజలు దేశ ఫలాలను పూర్తిస్థాయిలో పొందాలంటే.. బాల్యం నుంచే రాజ్యాంగ పాఠాలు బోధించాలి.
- అత్యంత పారదర్శకంగా ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందించే విధంగా అధికారులు విశేష కృషి చేయాలి.
- కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా భారత రాజ్యాంగం దినోత్సవం



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...ప్రజాస్వామ్య దినోత్సవం ప్రజాస్వామ్యం పట్ల అవగాహన పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ హాలులో భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్, సంబంధిత కలెక్టరేట్ వివిధ శాఖల అధికారులు సిబ్బందితో కలిసి జిల్లా కలెక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలవేసి రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం 1949, నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని రచించారని, రాజ్యాంగ రచనలో డా. బీఆర్ అంబేద్కర్ ప్రధాన భూమిక పోషించారన్నారు. నేడు భారత రాజ్యాంగం ఆవిర్భవించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం మనకు ఎంతో గర్వ కారణమన్నారు. ఈరోజు మన అందరికి ఎంతో ప్రత్యేకమైన రోజన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని అన్ని జిల్లాల్లో మండల కార్యాలయాల్లో, పంచాయతీ కార్యాలయాల్లో, నిర్వహిస్తున్నామని చెప్పారు దేశంలో కుల, మత, భాష, లింగ, ప్రాంత, జాతి మొదలైన తారతమ్యాలు లేకుండా అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించేం దుకు రాజ్యాంగం. ఓ కరదీపికలా పనిచే స్తోంది. అని చెప్పారు. రాజ్యాంగం లోని ప్రజాస్వామిక వ్యవస్థలను వినియోగిం చుకుంటూ సామాజిక, ఆర్థిక విప్లవం ద్వారా నూతన సమానత్వం సాధ్యపడుతుందన్నారు. దేశం లోని అన్ని మతా తెగలు, ఆదివాసీ, దళితా అణగారిన, పీడిత వర్గాల ప్రజలకు రాజ్యాంగం రక్షణ పనిచేస్తుందన్నారు. దేశం లోని అన్ని మతాలు, తెగలు, ఆదివాసీ, దళితులు, అణగారిన, పీడిత వర్గాల ప్రజలకు రాజ్యాంగం రక్షణగా నిలవాలని దాని సృష్టికర్తలు ఆకాంక్షించారని చెప్పారు.. వారి కలలను నిజం చేస్తూ బడుగు బలహీన అణగారిన వర్గాలు, మహిళలు ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో దూసుకుపోతున్నారన్నారు. ఈ క్రమంలో ఆ విలువల పట్ల పౌరుల్లో గౌరవ భావాన్ని పెంపొందించేందుకు ఏటా నవంబరు 26న రాజ్యాంగ దినో త్సవాన్ని నిర్వహిస్తున్నారు. అని చెప్పారు. ప్రజలు దేశ ఫలాలను పూర్తిస్థాయిలో పొందాలంటే.. బాల్యం నుంచే రాజ్యాంగ పాఠాలు బోధించాలి. ప్రజలంతా ఒకటే అనే భావన వారి మనసుల్లో నాటేందుకు, సామాజిక, ఆర్థిక అంతరాలు చెరిపేసి సమతాభావం పెంపొందిం చేందుకు ఆ విలువలు అత్యావశ్యం. మౌలిక లక్ష్య సాధన కోసం పీఠికను ప్రతిరోజు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించాలన్నారు. అనంతరం అధికారులు సిబ్బందితో కలిసి భారత రాజ్యాంగ దినోత్సవం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో యూనస్, సంబంధిత వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం

## -జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

- రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ సేవలు మరువలేనివి.
- కులమత బేధాలు పక్కనపెట్టి దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.
- ఉద్యోగులు తమ విధులు కర్తవ్యం గా భావించి నిష్టతో పని చేయాలి

సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి...భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవ వేడుకలు మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి స్మరించుకున్నారు అనంతరం రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75



సంవత్సరాలు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకుని ప్రజలకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలను కలెక్టర్ తెలిపారు. "హమారా విధానం, సంవిధాన్



%-% హమారా స్వాభిమాన్" అనే నినాదంతో కార్యక్రమం సాగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆవిష్కరించిన విలువలను గౌరవించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కులమత బేధాలను పక్కన పెట్టి, దేశ అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రాజ్యాంగంలోని పౌర హక్కులు ప్రతి ఒక్కరికీ సమానంగా చేరేలా చూడాల్సిన బాధ్యత మనందరిది అన్నారు. ఉద్యోగులు తమ విధులను కర్తవ్యంగా భావించి నిష్టతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజారాణి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, పాల్గొన్నారు.

# నూతన సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన కౌన్సిలర్ పెద్ద దొడ్డి చంద్రయ్య

జిన్నారం మేజర్ న్యూస్:ఐడిఏ బొల్లారం నూతన సిఐ గా బాధ్యతలు స్వీకరించిన ఎం.రవీందర్ రెడ్డిని మున్సిపల్ ఒకటో వార్డు కౌన్సిలర్ పెద్ద దొడ్డి చంద్రయ్య ఆధ్వర్యంలో కార్యకర్తలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సి ఐ రవీందర్ రెడ్డి ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపాలిటీలో శాంతిభద్రతల స్థాపనకు కృషి చేయాలని సిఐని కోరారు. విధి నిర్వహణలో సంపూర్ణ సహకార అందిస్తామన్నారు. కార్యక్రమంలో గాంధీనగర్ ప్రజలు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనుల జాతర కార్యక్రమాల్లో

## ట్రైనీ కలెక్టర్లు



కొండాపూర్ మేజర్ న్యూస్ : మల్లేపల్లి గ్రామపంచాయతీలో ట్రైనీ ఐఏఎస్ అధికారులు గ్రామంలో పర్యటించి రైతుల ఇంటికి వెళ్లి వారు వేసే వివరాలు అడిగి తెలుసుకున్నారు స్వయం సంఘాల ద్వారా డ్వాక్రా మహిళలు తీసుకున్న రుణాల ద్వారా వారు ఏ వ్యాపారాలు వాటిపై ఆదాయం ఏ విధంగా వస్తుందో అడిగి తెలుసుకున్నారు ఉపాధి హామీ పథకం ద్వారా పనుల జాతరలో భాగంగా క్యాటిల్ షెడ్ పనులను ప్రారంభించారు గ్రామపంచాయతీ సిబ్బందికి శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయడం జరిగింది మహిళా సంఘాలు అంగన్వాడీ టీచర్లు గ్రామ నక్షను ముగ్గులతో వేయడం ఆకట్టుకుంది ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్లు సచిన్ చౌ బె మేనగా దీక్ష నిఖిల్ భరద్వాజ్ ఎంపీడీవో టి శ్రీనివాస్ డిప్యూటీ తాసిల్దార్ ప్రదీప్ గ్రామపంచాయతీ సెక్రెటరీ కటకం శ్రీనివాస్ అంగన్వాడి టీచర్లు వివో లీడర్స్ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# దాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి

- ధాన్యం తరలింపులో మిల్లర్ల అలసత్వాన్ని సహించం.
- ప్రభుత్వ పాఠశాల,కళాశాలలో విద్యార్థుకు,ప్రభుత్వ హాస్పిటల్లలో రోగులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి..కొల్చారం మండలం పోతన శెట్టిపల్లి గ్రామంలోని ఐకెపి వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం మండల కేంద్రంలోని సత్యసాయి రైస్ మిల్ మరియు కేజీవీబీ పాఠశాలలో వంటగదిని ,వంటలను వండే వస్తువులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేసి,రైతులకు సత్వరమే వారి అకౌ%శీ%ట్లలో డబ్బులు జమ చేయాలన్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండాలని ఆదేశించారు. ధాన్యం తరలింపులో మిల్లర్ల అలసత్వాన్ని సహించమన్నారు. ధాన్యం లోడింగ్ అన్లోడింగ్ లో ఇబ్బంది కలగకుండా ఉండేందుకు మిల్లర్లు సహకరించాలన్నారు. పౌష్టిక ఆహారాన్ని అందించాలి. ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు,ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మంచి నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి లోటు పట్లు లేకుండా చూడాలన్నారు. వంట గది,వంట సామగ్రిని ఎపుడు శుభ్రంగా ఉంచాలని,కేజీవీబీ పాఠశాల సిబ్బందికి సుంచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మడేలెశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే పల్లా



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల పట్టణ కేంద్రం లో నూతనంగా నిర్మించిన రజకుల కులదైవమైన మడేలెశ్వర స్వామి వారి గుడిని మంగళవారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల పట్టణ బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

● కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి వెంటనే డబ్బులు పడేందుకు ఏర్పాటు చేయాలి

## : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి న్యూఢిల్లీ నుండి రాష్ట్రంలోని మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, కేంద్రాలలో గన్ని సంచులు, ప్యాడి క్లీనర్స్, అందుబాటులో ఉంచుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి రైతులకు వెంటవెంటనే డబ్బులు పడే విధంగా సంబంధిత జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు, సన్న రకం కు బోనస్ డబ్బులు వెంటనే మంజూరు చేయాలన్నారు,మహబూబ్ నగర్ రైతు సదస్సు లోపు రైతులందరికీ వారి వారి ఖాతాలలో ధాన్యం కొనుగోలు డబ్బులు పడేలా ఆర్థిక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై రైతులకు అందిస్తున్న సౌకర్యాల గురించి ప్రజలకు చేరే విధంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు, ఈ వీడియో కాన్ఫరెన్స్ ఆన్లైన్ ద్వారా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి, పౌరసరఫరాల కమిషనర్ చౌహాన్, తదితరులు పాల్గొని ధాన్యం కొనుగోళ్లపై సూచనలు జారీ చేశారు, ఈ సందర్భంగా మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నడుస్తుందని ప్రస్తుతం 1,75 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు చేసి కొనుగోలు కేంద్రాల వద్ద నిలువ ఉన్నదని సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని కొనుగోలు ఎలాంటి అవాంతరాలు జరగకుండా ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించడం జరిగిందని తెలిపారు గత వారం రోజుల నుండి ప్రతిరోజు 8,000 మెట్రిక్ టన్నుల నుండి 10 వేల మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు జరుగుతుందని ప్రస్తుతం 93 మిల్లులు టాకింగ్ చేయడం జరిగిందని బ్యాంక్ గ్యారంటీ కూడా ఇవ్వడానికి ముందుకు వచ్చారని , కొనుగోలు ఎటువంటి సమస్యలు లేవని, సివిల్ సప్లై కమిషనర్ ఆదేశాలను పాటిస్తూ మన జిల్లాలో అంచనాలకు అనుగుణంగా ధాన్యాన్ని నిలువ చేసుకుని అదనంగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని మా జిల్లా నుండి ఇతర జిల్లాలకు కూడా రవాణా చేస్తున్నామని, మిల్లర్స్ దగ్గర లారీలు వెయిటింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అన్లోడింగ్ జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు,



పటిష్ట పర్యవేక్షణకు రెవెన్యూ డిపార్ట్మెంట్ నుండి ఒకరిని నియమించుకొని లారీ అన్లోడింగ్ కి ఎంత టైం పడుతుంది మిల్లర్స్ ఏమైనా సమస్యలు సృష్టిస్తున్నారా రైతులు మిల్లర్స్ వల్ల ఏమైనా ఇబ్బంది ఎదుర్కొంటున్నారా అనే విషయాలను పరిశీలిస్తున్నామన్నారు .సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ధాన్యం కొనుగోలు పై చర్చించిన అంశాలను పరిగణలోకి తీసుకొని రైతుల పేమెంట్ విషయంలో కూడా ప్రణాళిక బద్ధంగా వ్యవహరిస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ నుండి అదనపు కలెక్టర్ నగేష్ , జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి బద్రీనాథ్ , జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ ఇతర శాఖల అధికారులు కలిసి పాల్గొన్నారు.

# పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రోడ్లు అద్వాన్నంగా మారాయి

## -దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి

● అందోల్ నియోజకవర్గం లో 30 కోట్లతో రోడ్ల మరమ్మతులకు శంకుస్థాపన. ● రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల పునర్నిర్మాణం పనుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. ● కుల గణన పూర్తి కావస్తున్నది. త్వరలో ప్రభుత్వానికి నివేదిక. ● చలికాలం దృష్ట్యా సంక్షేమ వసతి ● గృహాలు, గురుకుల పాఠశాలల విద్యార్థులకు మెరుగైన వస్తువులు కల్పించాలి. ● విద్యార్థులకు బ్లాంకెట్లు, స్వెటర్ల పంపిణీకి చర్యలు. ● విద్యార్థులకు మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుంది.



సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి..గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రోడ్ల మరమ్మత్తులు లేక రాష్ట్రంలో రోడ్లన్నీ అధ్వాన్నంగా తయారయ్యాయి అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం అందోల్ నియోజకవర్గంలో సుమారు 30 కోట్లతో వివిధ రోడ్డు పునర్నిర్మాణం పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత పది సంవత్సరాల కాలంలో రోడ్లు మరమత్తు పనులు చేపట్టకపోవడం తో రోడ్లన్నీ అధ్వానంగా తయారయ్యాయి అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల పునర్నిర్మాణ పనుల్లో ఉందన్నారు. అందులో నియోజకవర్గంలో మంగళవారం రూ .30 కోట్లతో వివిధ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసినట్లు మంత్రి తెలిపారు. మంగళవారం పుల్కల్ మండలం కోడూరు ఎక్స్ రోడ్డు నుండి కొండారెడ్డిపల్లి ఎక్స్ రోడ్ వరకు కోట్లతో, డాకుర్ పిడబ్ల్యుడి రోడ్డు నుండి పోతిరెడ్డిపల్లి ఎక్స్ రోడ్ వరకు కోట్లతో, రోళ్ల పహాడ్ గేట్ నుండి గ్రామం వరకు కోట్లతో రోడ్డు నిర్మాణం పనులకు మంత్రి దామోదర్ శంకుస్థాపన చేశారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని అన్ని రోడ్లకు మరమ్మతు పనులు చేపట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే కులగనున కార్యక్రమం పూర్తికావస్తుందన్నారు. సామాజిక ఇంటింటి సర్వే పూర్తికాగానే ప్రభుత్వం నీకు నివేదిక అందజేయున్నట్లు తెలిపారు. చలికాలంను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు గురుకుల పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం చర్యలు



చేపట్టిందన్నారు గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు గురుకుల పాఠశాల విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు మేస్చార్జీలు పెంచిందన్నారు విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించేలా చర్యలు చేపట్టిందన్నారు. చలికాలంలో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉండడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్, పంచాయతీ రాజ్, ఎస్ ఈ జగదీశ్, ఆర్ డి ఓ పాండు, మండల ప్రత్యేక అధికారి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఈ.వి.ఎం. లు ట్యాంపరింగ్ చేయబడవు

## జిల్లా ఎన్నికల అధికారి క్రాంతి వల్లూరు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...ఎన్నికలలో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈ.వి.ఎం.) ట్యాంపరింగ్ చేయబడవని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించిందని. సంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికలలో పేపర్ బ్యాలెట్ విధానాన్ని మళ్లీ ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కొట్టి వేసిందని, ఈ.వి.ఎం. ట్యాంపరింగ్ పై పిటిషనర్ చేసిన వాదనలను న్యాయస్థానం తిరస్కరించిందని తెలిపారు. ఎన్నికలలో ఓడిపోయినప్పుడు మాత్రమే ఈ.వి.ఎం.ల విశ్వసనీయతను ప్రశ్నించే నాయకుల అస్థిరతను ఎత్తి చూపిందని తెలిపారు.

# దాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి

## ధాన్యం తరలింపులో మిల్లర్ల అలసత్వాన్ని సహించం



కొల్చారం మేజర్ న్యూస్ :మెదక్ జిల్లా కొల్చారం మండలం లో పర్యటించిన కలెక్టర్ రాహుల్ రాజు. ప్రభుత్వ పాఠశాల,కళాశాలలో విద్యార్థుకు,ప్రభుత్వ హాస్పిటల్లలో రోగులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలోని ఐకెపి వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం మండల కేంద్రంలోని సత్యసాయి రైస్ మిల్ మరియు కేజీవీబీ పాఠశాలలో వంటగదిని ,వంటలను వండే వస్తువులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేసి,రైతులకు సత్వరమే వారి అకౌ%శీ%ట్లలో డబ్బులు జమ చేయాలన్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండాలని ఆదేశించారు. ధాన్యం తరలింపులో మిల్లర్ల అలసత్వాన్ని సహించమన్నారు. ధాన్యం లోడింగ్ అన్లోడింగ్ లో ఇబ్బంది కలగకుండా ఉండేందుకు మిల్లర్లు సహకరించాలన్నారు. పౌష్టిక ఆహారాన్ని అందించాలి.ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు,ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మంచి నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి లోటు పట్లు లేకుండా చూడాలన్నారు. వంట గది,వంట సామగ్రిని ఎపుడు శుభ్రంగా ఉంచాలని,కేజీవీబీ పాఠశాల సిబ్బందికి సుంచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూంలలో సి సి రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక ( ఆర్ సి) సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక నియోజకవర్గంలో అక్బరుపేట-భూంపల్లి మండలంలోని భూంపల్లి గ్రామంలో డబల్ బెడ్ రూం లలో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. ఎస్సి,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మంగళవారం శంకుస్థాపన చేశారు. ప్రారంభానికి ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలన చేశారు.ఎమ్మెల్యే సంబంధిత అధికారుతో ఆసుపత్రి గురించి మాట్లాడారు ఆసుపత్రికి సంబంధించిన పూర్తి పనిలో త్వరితగతిన పూర్తి చేసి ఆసుపత్రిని ప్రాంభించాలి అని అధికారులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో గ్రామ మాజీ ఎంపిటిసి అబ్బుల ఉమారాని-బాలాగౌడ్ మాజీ ఉప సర్పంచ్ వడ్ల ప్రభాకర్ తో పాటు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జిడిపల్లి రవి దుబ్బాక పిఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాష్ నాయకులు దోమకొండ నర్సింలు గ్రామ కమిటీ అధ్యక్షుడు అయితం శ్రీనివాస్ నందాల కిషన్ వడ్ల బాలచారి మండలనికి సంబంధించిన వివిధ గ్రామాల మాజీ సర్పంచ్లు,ఎంపిటిసి లు నాయకులు భూంపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ఎవో రాజ్

నారాయణ రామాయంపేట మేజర్ న్యూస్ రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల చేత నేరుగా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈరోజు రామాయంపేట రైతు వేదిక నందు వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా రైతులకు అవగాహన కల్పించడం జరిగింది ఈ అవగాహన కార్యక్రమంలో రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులు మండల వ్యవసాయ అధికారులు ఇంచార్జి వ్యవసాయ సహాయ సంచాలకులు రాజ్ నారాయణ పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఈ వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా మూడు అంశాలపై ప్రధానంగా అవగాహన కల్పించడం జరిగిందని మొదటగా జీరో టిల్లజ్ విధానంలో వరి తర్వాత పొలంలో దున్న కుండానే మొక్కజొన్న వేసే విధానం పైన అవగాహన కల్పించడం జరిగింది ఈ విధానం ద్వారా రైతుకు సమయం నీటిపారుదల మరియు ఖర్చులు కలిసి వస్తాయి రెండో విధానం వరికి ప్రత్యామ్నాయంగా ఇతర పంటలను మినుములు పెసర్లు కంది పొద్దుతిరుగుడు నువ్వులు వంటి స్వల్పకాలిక పంటలు వేసుకోవడం ద్వారా వరి తర్వాత వరిలో వచ్చేటువంటి కలుపు తెగుళ్ల పురుగులు సమర్థవంతంగా అరికట్టవచ్చు అదేవిధంగా ఒక ఎకరం వరి పంట పండించేటువంటి నీటితో రెండున్నర ఎకరాల ఆరుతడి పంటలను పండించవచ్చు ఈ పంటలన్నీ 70-100 రోజులలో పంట కోతకు వచ్చే అవకాశం ఉన్నందున రైతుకు అతి తక్కువ ఆదాయం వచ్చే అవకాశం ఉంది అదేవిధంగా పంట మార్పిడి చేయడం ద్వారా తర్వాత పంటలో పంటల దిగుబడి గణనీయంగా పెరిగే



అవకాశం ఉంది ఈ అంశాలన్నిటి పైన రైతులకు సమగ్ర అవగాహన కల్పించడం జరిగింది చివరగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైనటువంటి డ్రోన్ల ద్వారా పురుగు మందులు తెగులు మందులు కలుపు మందులు పిచికారి గూర్చి వివరించడం జరిగింది రోడ్ల వినియోగం ద్వారా రైతు యొక్క సమయం శ్రమ ఖర్చు అయ్యే అవకాశం ఉంది పురుగు మందుల యొక్క వినియోగ సామర్థ్యం పెరిగే అవకాశం ఉంది నూతన సాంకేతిక పరిజ్ఞానం అయినటువంటి రోడ్ల వినియోగంపై రైతులకు కలిగినటువంటి వివిధ సాంకేతిక సందేహాలను సలహాలను ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల ద్వారా నివృత్తి చేయడం జరిగింది. ఇట్లాంటి మరిన్ని రైతుకు సంబంధించిన వ్యవసాయ సంబంధిత సాంకేతిక అంశాలపై ప్రతి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని

# తూప్రాన్ 12వ డ్రైనేజీ పనులు ప్రారంభం



తూప్రాన్ మేజర్ న్యూస్: తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో 12వ వార్డు ఏబీ కాలనీ డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారనీ తెలుసుకొని కాలనీవాసుల అభీష్టం మే-రకు తూప్రాన్ మున్సిపల్ చైర్పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ మరియు వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి గారూ, 12 వ వార్డు కౌన్సిలర్ జమల్పూర్ లక్ష్మీబాయి నర్సోజి , కౌన్సిలర్లు శ్రీశైలం గౌడ్, కలసి నూతన డ్రైనేజీ పనులకు ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ఏబి కాలనీవాసులు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెండు ట్రాక్టర్లు ఢీ.. -ఒకరికి గాయాలు

బెజ్జంకి,నూర్యన్యూస్: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ అతివేగంగా దూసుకొచ్చి మరో రైతు ట్రాక్టర్ ను ఢీ కొట్టిన సంఘటన మంగళవారం మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామ శివారులో చోటు చేసుకుంది. ఈ ఘటనలో



గూడెం గ్రామానికి చెందిన రైతు దేశి రాజయ్యకు గాయాలయ్యాయి. ఇసుక రవాణా ట్రాక్టర్ డ్రైవర్లు అతివేగంగా నడుపుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాహనదారులు వాపోతున్నారు.

# దోమలను అరికట్టి ఆరోగ్య సమాజానికి పునాది వేద్దాం

## గజ్వేల్ డివిజన్ సబ్ యూనిట్ ఆఫీసర్ ,బి. శ్రీనివాస్ కుమార్

గజ్వేల్ మేజర్ న్యూస్ :గజ్వేల్ మండల ది లాల్ పూర్ గ్రామంలో సోమవారం రాత్రి ఇంటింటికి తిరిగి ఫ్రీ టాస్ మైక్రో ఫైలేరియా సర్వేలో భాగంగా ఫైలేరియా బ్లడ్ శాంపిల్స్ తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫైలేరియా రోగకారక క్రిములను వ్యాప్తి చెందుతున్నాయని ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నమన్నారు. మురికి కాలువలను శుభ్రంగా ఉంచుకోవాలని, మురుగునీటి కాలువలను లేకుండా జాగ్రత్త తీసుకోవాలని దోమల నివారణకై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఇంట్లోకి దోమలు రాకుండా చర్యలు తీసుకోవాలని, గుడ్ నైట్, ఓడ మాస్, దోమతెరలు, మస్కిటో లాంటి వాడాలని చెప్పారు. ఇంట్లో పాత వస్తువులు , కొబ్బరి చిప్పలు ,కూలర్స్ లో నీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, దోమల వల్ల అనేక రకమైన వ్యాధులు సంక్రమిస్తారని ఫైలేరియా, మలేరియా, డెంగ్యూ ,చికెన్ గున్యా, లాంటివి వ్యాధులు సంక్రమిస్తాయని స్పష్టం చేశారు. మన ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో, మన పరిసరాలను కూడా అంతే శుభ్రంగా ఉంచుకోవాలని, గ్రామంలో సుమారు 300 మందికి బ్లడ్స్ శాంపిల్స్ సేకరించి ఫ్రీ టాస్ మైక్రో ఫైలేరియా సర్వే నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో



గజ్వేల్ డివిజన్ ఎపెడమిక్ సెల్ సభ్యులు దేవసాని వాసుదేవ్, బి ,దుర్గా గౌడు డి. నాగరాజు,ఆరోగ్య కార్యకర్తలు, కాసుల జితేందర్ రెడ్డి, ఎస్. ప్రభాకర్. సాయిరాం. సత్యనారాయణ. వెంకట్ రాములు. . ఫీల్డ్ వర్కర్ రమేష్ . విలేజ్ సెక్రటరీ వేణుగోపాల్ ఆశ కార్యకర్తలు ఏం. మంజుల, కె.శ్యామల, జాంగిరమ్మ సీఏ నికిత, స్వామి , నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మనవడి పుట్టినరోజున అన్నదానంలో ఆత్మ రాములు




సిద్ధిపేట:మేజర్ న్యూస్: పిల్లల పుట్టినరోజు సందర్భంగా పేదవారికి సేవా కార్యక్రమాలు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు ఆత్మ రాములు. అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సిద్దిపేట జిల్లా గౌరవ సభ్యులు,ఐసిసి చైర్మన్ బెజుగాం ఆత్మ రాములు తన మనవడి సంహిత్ సంపత్ కుమార్,శ్రావణి దంపతుల కుమారుడి పదవ జన్మదినోత్సవ సందర్భంగా మంగళవారం స్థానిక పట్టణంలోని పట్టణ నిరాశ్రయుల వృద్ధాశ్రమంలో అన్న దానం,స్వీట్స్,పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆత్మా రాములు మాట్లాడుతూ పిల్లల పుట్టినరోజు సందర్భంగా తమ తల్లిదండ్రులు గాని పెద్దలు గాని ఇలా పేదవారి కోసం ఏదైనా సేవా కార్యక్రమాల్లో భాగస్వాములై వారికి అండగా నిలబడితే కలిగే తృప్తి అనిర్వచనీయమైనదని అన్నారు. ప్రతి ఒక్కరు ఇలాగే తమ తమ పిల్లల పుట్టిన రోజు సందర్భంగా పేదవారికి సేవా కార్యక్రమాలు చేస్తారని ఆశించారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ జిల్లా గవర్నర్ సిహెచ్ బాల చంద్రం,ఎస్ ఎమ్ సి జే పిఆర్ఓ వనజ,వైస్ గవర్నర్ సోమ శివకుమార్,రీజియన్ చైర్మన్,ధనుంజయ,మిత్ర క్లబ్ అధ్యక్షులు కైలాసం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన విజయోత్సవాలు

బెజ్జంకి,సూర్యన్యూస్: మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రజా పాలన విజయోత్సవాలతోపాటు, రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా అభివృద్ధి,మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం గ్రామాల్లో ఏదో ఒక పనిని చేపట్టాలనే ప్రత్యేక సంకల్పంతో "పనుల జాతర" కార్యక్రమం చేపట్టగా అందులో భాగంగా మంగళవారం మండల పరిధిలోని మ-ంత్తన్నపేట,బెజ్జంకి క్రాసింగ్,గాగ్గిల్లాపూర్ గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనులు చేపట్టగా మండల ప్రత్యేక అధికారి వరద రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీలో అత్యధిక రోజులు పనిచేసిన వారిని,శుభ్రత పారిశుద్ధ్యం పెంపొందించేందుకు కృషి చేసిన వారిని సన్మానించారు. అనంతరం అమృత సరోవర్ చెరువు కట్టపై నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యాంగ పీఠికను ఉపాధి హామీ కూలీలచే

**పనుల జాతర"కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రత్యేక అధికారి వరద రెడ్డి**



చదివించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి డాటా నమోదును పరిశీలించారు. ఏఎంసి చైర్మన్ పులి కృష్ణ,ఎంపిడిఓ ప్రవీణ్, ఏపీఓ రాజబాబు,ఉపాధి హామీలు కూలీలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో అకస్మాత్తుగా తనిఖీ

## మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి

తూప్రాన్ మేజర్ న్యూస్: తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని అల్లాపూర్ శివారులో టోల్ ప్లాజా వద్ద బాలుల గురుకుల పాఠశాలను మంగళవారం మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి ఆకస్యంగా తనిఖీ చేశారు. బాలుల గురుకుల పాఠశాలను లిమంత్రి పొన్నం ప్రభాకర్ రాకతో మారిన పరిస్థితిలి విషయం తెలిసింది కాబట్టి విద్యార్థులకు ఎలాంటి లోటుపాటలు రాకుండా పిల్లలను మరుగుదొడ్లు, మూత్రశాలను శుభ్రంగా ఉంచి పిల్లలను ఆరోగ్యవంతంగా చేయాలని సమయానికి భోజనం ఆహార పదార్థాలు ఇవ్వాలని ఆలా ఇచ్చినట్టయితే పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని మున్సిపల్ కమిషనర్ పేర్కొన్నారు, చదువు పట్ల మంచి మార్కులు వచ్చే విధంగా ప్రత్యేక దృష్టి సాధించాలని చెడు అలవాట్లకు పాల్పడకుండా వారిపట్ల అప్రపృతంగా ఉ



ండాలని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో మేనేజర్ రఘు వర్ధన్, దు-ర్గయ్య, మధు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు,

# 30 మంది మహిళలకు ఎంబ్రాయిడరీ కిట్ల పంపిణీ

మద్దూర్/మేజర్ న్యూస్: మండలంలోని జాలపల్లి గ్రామంలో 30 మంది మహిళా సంఘాల సభ్యులకు తాజా మాజీ



జెడ్పిటిసి టిపిసిసి కార్యదర్శి సభ్యులు గిరి కొండల్ రెడ్డి మంగళవారం ఎంబ్రాయిడరీ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు వ్యవసాయం ఇంటి పనికే పరిమితం కాకుండా ప్రత్యామ్నాయంగా అదనపు ఆదాయం పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో

# పదేళ్లు ఆందోల్ ను భ్రష్టు పట్టించారు

## -30 కోట్లతో రోడ్డు మరమ్మతు పనులు : రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



అందోల్ మేజర్ న్యూస్ : పదేళ్లపాటు ఆందోల్ నియోజకవర్గంను గత ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర ఆరోపించారు. ఆందోల్, పుల్కల్ మండలాల్లో పలు అభివృద్ధి పనులకు మంగళవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శంకుస్థాపనలు చేశారు. పుల్కల్ మండలం లోని కోడూరు చౌరస్తా రోడ్డు నుండి కొండారెడ్డిపల్లి చౌరస్తా రోడ్డు(వయా బొమ్మారెడ్డిగూడెం) నిర్మాణానికి 4.69 కోట్ల నిధులతో చేపడుతున్న పనులకు కోడూరు చౌరస్తా రోడ్డు వద్ద శంకుస్థాపనలు చేశారు. అందోల్ మండల పరిధిలోని డాకూర్ పిడబ్ల్యుడి రోడ్డు నుండి పోతిరెడ్డిపల్లి చౌరస్తా రోడ్డు (వయా మాసాంపల్లి) వరకు 2.38 కోట్లతో చేపడుతున్న పనులకు శంకుస్థాపనలు చేశారు.రోళ్లపహాడ్ గేట్ నుండి రోళ్లపహాడ్ గ్రామం వరకు రోడ్డు నిర్మాణానికి 1.40 కోట్లతో రోళ్లపహాడ్ గేటు వద్ద శంకుస్థాపనలు చేశారు. నియోజకవర్గంలో 13 రోడ్ల అభివృద్ధికి ఇటీవల ప్రభుత్వం సుమారు రూ. 25.08 కోట్లు కేటాయించిందని అన్నారు. రోడ్ల అభివృద్ధితో ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగు పడుతుందన్నారు. వీలైనంత వేగంగా పనులను పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ప్రజా ప్రభుత్వంలో విద్య, వైద్యం, రోడ్లు వంటి మౌలికవసతుల కల్పనకు ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ చంద్ర శేఖర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, పీఆర్ ఎస్ ఈ జగదీష్, ఆర్డీవో పాండు, పీఆర్ డిప్యూటీ ఈఈ కురుమయ్య, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ ఎస్. జగన్మోహన్రెడ్డి, మార్కెట్ చైర్మన్ ఎం.జగన్మోహన్రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ పద్మనాభరెడ్డి, మాజీ స్కోర్ చైర్మన్ సంగమేశ్వర్, వైస్ చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్లు ఎస్.సురేందర్గౌడ్, డి.శంకర్, ఆర్. సురేష్, దుర్గేష్, హరికృష్ణాగౌడ్, సోసైటీ చైర్మన్ జీఆర్.నరేందర్రెడ్డి, మాజీ ఎంపీపీ వైస్ ప్రెసిడెంట్ మహేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అశోక్, మాజీ ఎంపిటీసీలు డి.వెంకటేశం, రాజీరెడ్డి, మాజీ కౌన్సిలర్లు ప్రదీప్ గౌడ్, పి.ప్రవీణ్కుమార్, శరత్బాబు, డాకూరిశ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, చింతకుంట శివకుమార్, పిట్ల లక్ష్మణ్, మండల పార్టీ అధ్యక్షులు దుర్గారెడ్డి, శివరాజ్, సత్యం, అశోక్, కృష్ణ, పాటు తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్ఆర్ నిధులతో విద్యాసంస్థలలో మెరుగైన వస్తువులు కల్పించాలి

## సాంఘిక సంక్షేమ శాఖ, బీసీ సంక్షేమ శాఖ గురుకుల ఆర్సీఓలు, పరిశ్రమల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...సిఎస్ఆర్ నిధులతో విద్యాసంస్థల్లో మెరుగైన వసతుల కల్పనకు కృషి చేయునట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, పరిశ్రమల శాఖ అధికారులు, గురుకులాల ఆర్ సి ఓ లు, పరిశ్రమల ప్రతినిధులతో కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. సిఎస్ఆర్ నిధులతో జిల్లాలోని మోడల్ పాఠశాలలో గురుకుల పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని అధికారులు ఆదేశించారు. సంక్షేమ వసతి గృహాలు గురుకుల పాఠశాల విద్యార్థులకు అవసరమైన దుప్పట్లు పరుపులు గీజర్లు సోలా హీటర్లు కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సి ఎస్ ఆర్ నిధులతో జిల్లాలోని కేజీబీవీపీ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు పాఠశాలల్లోనూ అంగన్వాడీ కేంద్రాలలో కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులు చేపట్టాలని అదనపు గదుల సౌకర్యం ఉన్న పాఠశాలల్లో డిజిటల్ ల్యాబ్లు ఏర్పాటు చేయాలని చలికాలంలో విద్యార్థులకు అవసరమైన గీజర్లు దుప్పట్లు ఏర్పాటు చేయాలని దీనికి ఆయా శాఖల ఆర్సీవోలు బాధ్యత తీసుకోవాలని సూచించారు. గురుకుల పాఠశాలల్లో, వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలని పాఠశాలల్లో శానిటేషన్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని , పాఠశాలల ఆవరణలో పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని అవసరమైతే పంచాయతీ సిబ్బందితో సమన్వయంతో పారిశుధ్య లోపం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలోని 17 కేజీబీవీ పాఠశాలలో 10 మోడల్ స్కూల్స్ కు అవసరమైన సిసి రోడ్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆయా సంక్షేమ శాఖ ల పాఠశాలలపై ఆర్ సి ఓ లు మక్కువ పెంచుకొని పూర్తిస్థాయి అభివృద్ధి చెందేలా ఆర్సీవోలు చర్యలు చేపట్టాలన్నారు. వివిధ శాఖల అధికారులతో ఆర్సీవోలు సమన్వయంతో పనిచేసే ఆయా పాఠశాలల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అఖేలేష్ రెడ్డి,, బీసీ సంక్షేమ శాఖ అధికారురి జగదీష్, , జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు,సంబంధిత గురుకుల ఆర్ సి లు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు, పాల్గొన్నారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

## - రోడ్ల నిర్మాణానికి 20 కోట్ల 86 లక్షల రూపాయల నిధుల మంజూరు : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చేరు మేజర్ న్యూస్ ...నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామం సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా నిధులు కేటాయిస్తున్నామని శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.ప్రజాపాలన వారోత్సవాలలో భాగంగా సి ఆర్ ఆర్ పథకం ద్వారా నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల పరిధిలో నూతన రోడ్ల నిర్మాణానికి 20 కోట్ల 86 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని నందిగామ నుండి బానూరు గ్రామం వరకు కోటి రూపాయలు అంచనా వేయడంతో నిర్మించి తలపెట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన అభివృద్ధి పనులకు రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ



పథకాలు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం నందిగామ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 50వేల రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, గోపాల్,. శ్రీశైలం యాదవ్, ఎంపీడీవో యాదగిరి, పంచాయతీరాజ్ విభాగం డి ఈ సురేష్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

### భేటీ బచావో భేటీ పడవో వాల్ పోస్టును ఆవిష్కరించిన ఎమ్మెల్యే




సంగారెడ్డి మేజర్ న్యూస్..జిల్లా మహిళా శిశు సక్షేమశాఖ,మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో నిజం పేట్ మండలంలో భేటీ బచావో భేటీ పడవో వాల్ పోస్టర్లు పట్లొల్ల డాక్టర్ సంజీవ రెడ్డి నారాయణఖేడ్ శాసన సభ్యులు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్య క్రమం లో ఎంఎల్ఏ మాట్లాడుతూ బాలల హక్కులు మరియు చట్టాలను మరియు బాల్యవివాహాలు ,బాలల అక్రమ రవాణా , హెల్ప్ లైన్ నంబర్స్ 181,1098 గురించి తెలియజేశారు.చదువుతోపాటు బాల బాలికలకు అన్ని రంగాల్లో సమాన అభివృద్ధి అవసరం అని సూచించారు.అదే విధంగా భేటీ బచావో భేటీ పడవో అవగాహన కార్యక్రమం జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ మరియు అంగన్వాడీ కేంద్రం నిజాం పేట్ లో నిర్వహించడంతో పాటు బాలిక పేరు మీద మొక్క నాటడం జరిగింది.ఈ కార్యక్రమలల్లో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పి చంద్ర శేఖర్ రెడ్డి , రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ శెట్కర్ ఎం పి డి ఓ శ్రీనివాస్ రెడ్డి,మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి,ఐకేపీ ఏపీఎం వంశి క్రిష్ణ ,సూపర్వైజర్ డి హెచ్ ఈ డబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ విశాల,ఫైనాన్సియల్ స్పెషలిస్ట్ పి నర్సింలు మరియు పాఠశాల సిబ్బంది , విద్యార్థులు మరియు అంగన్వాడి టీచర్స్,మహిళలు తదితరులు పాల్గోన్నారు.

# సీఎం ఆర్ చెక్కులు పంచిన ఎమ్మెల్యే



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని పైతర గ్రామంలో నర్సాపూర్ ఎమ్మెల్యే శ్రీమతి వాకిటి సునీత లక్ష్మారెడ్డి గారి చేతుల మీదుగా పైతర గ్రామానికి చెందిన వెల్మకన్న పెద్ద బాలమ్మ కి మరియు పోతుల పోచమ్మ లకి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ యువత అధ్యక్షులు రవితేజ రెడ్డి తోపాటు బి ఆర్ఎస్ కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు

# దుబ్బాక వంద పడకల ఆసుపత్రిని పరిశీలించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక (ఆర్ సి) సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక నియోజకవర్గంలో మంగళవారం రోజున దుబ్బాక పట్టణం లోని ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రి లో రోగులకు అందుతున్న వైద్యసేవలను పరిశీలించి, ఆసుపత్రి రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు, ఆస్పత్రి రికార్డులను పరిశీలించి నాణ్యతమైన వైద్యం కోసం చేపట్టాల్సిన చర్యల గురించి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఆసుపత్రికి వస్తున్న రోగులందరికి ఏలాంటి ఇబ్బంది లేకుండా వైద్య సేవలు అందించాలని ఆయన కోరారు. నియోజకవర్గ ప్రజలందరూ ఈ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఎస్ సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య , ఆసుపత్రి సూపరిడెంట్ హేమరాజ్ సింగ్ గారు, మునిసిపల్ చైర్మన్ గన్నే వనిత భూంరెడ్డి, కౌన్సిలర్ లు మాజీ ప్రజాప్రతినిధులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

## భరతమాత , అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించిన పోలీస్ కమిషనర్ అనురాధ

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగం ఆమోదించి నేటికీ 75 సంవత్సరాలు అయినందున భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను మంగళ వారం రోజున పోలీస్ కమిషనరేట్ లో సిపి అనురాధ ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్, భరత మాత చిత్రపటాలకు సిపి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వము, సౌభాగ్యత్వాలను అందిస్తూ రూపొందించబడిన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదించబడిందన్నారు. నేటికీ 75 సంవత్సరాలు పూర్తయినందున జిల్లా ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, ఏసీపీలు మధు, పురుషోత్తం రెడ్డి, రవీందర్, శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి



ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఏఓ యాదమ్మ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ విష్ణు ప్రసాద్, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో పనుల జాతర : కలెక్టర్ మను చౌదరి

కొండపాక మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వము ప్రజా పాలనలో భాగంగా గ్రామాల్లో పనుల జాతర మొదలైందని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు మంగళవారం ప్రజాపాలనలో భాగంగా మండల పరిధిలోని గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన 2024 ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు మన ఊరిలో పనుల జాతర రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమంలో ఈజీఎస్లో రైల్వే ట్రాక్ నుండి బందారం వరకు ఒకటిన్నర కిలోమీటర్ మట్టి రోడ్డు నిర్మాణ పనులను కలెక్టర్ మను చౌదరి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ప్రజా పాలన ఉత్సవాల్లో భాగంగా విధులు నిర్వహించిన గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లను ఈజీఎస్ కూలీలను ఆయన సన్మానించారు ప్రజా పాలన రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ పీఠిక కలెక్టర్ చదివి గ్రామస్తులకు వినిపించారు జిల్లాలో ఎంపికైన అమృత్సర్ సరోవర్ సైట్లలో కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నమన్నారు గ్రామీణ ప్రాంతాలలో వసతులు పెంచేందుకు ఎంఎన్ఆర్ జిఎస్ ద్వారా వ్యవసాయ వ్యవసాయతర పనులను చేపడుతున్నామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధుల భాగస్వాముల చేసి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు ఉత్తమ సేవా అందించిన గ్రామపంచాయతీ వర్కర్స్ ను వంద రోజులు పని దినాలు పూర్తి చేసుకున్న ఉపాధి హామీ కూలీలను మొక్కలను సంరక్షించి పచ్చ ధనాన్ని పెంపొందించడంలో కృషి చేసిన ను కలెక్టర్ మను చౌదరి ఘనంగా సన్మానించారు ప్రజా పాలన భాగంగా మండల పరిధిలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పంచాయతీల



వద్ద ప్రజాపార్న కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించార బం దా రం దర్గా నుండి బం దా రం వరకు డాంబర్ రోడ్డు మంజూరు అయినట్లు కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు బట్ట పరశురాములు తెలిపారు మంజూరు చేసిన ప్రతి నాయకునికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు సెట్విన్ అధికారి అమీనా ఎంపీడీవో వెంకటేశ్వర్లు పంచాయతీ కార్యదర్శి చక్రపాణి ఉపాధి హామీ కూలీలు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ అధ్యక్షులు గంగుల వెంకటేష్ యువత అధ్యక్షులు బట్ట నరేష్ తాజా మాజీ వార్డు నరేష్ గౌడ్ కొలుపుల గంగాధర్ రాజు ఐలయ్య నరేష్ మహేష్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ దేవాలయానికి గ్రానెట్ అందించిన హరీష్ రావు

### -కృతజ్ఞతలు తెలిపిన ముదిరాజ్ సంఘం సభ్యులు

చిన్నకోడూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కస్తూరి పల్లి గ్రామంలో నిర్మిస్తున్న పెద్దమ్మ దేవాలయానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు రూ.60 వేలు విలువ గల గ్రానెట్ ను అందించినట్లు ముదిరాజ్ సంఘం సభ్యులు తెలిపారు. గ్రామంలో పెద్దమ్మ దేవాలయ నిర్మాణం చేపట్టామని..తమరి సహాయ సహకారాలు అందించాలని హరీష్ రావును కోరగా సానుకూలంగా స్పందించి స్థానిక నాయకుల ద్వారా దేవాలయానికి గ్రానెట్ పంపించినట్లు తెలిపారు. పెద్దమ్మ దేవాలయానికి తన వంతు సాయంగా గ్రానెట్ అందించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ మాజీ సర్పంచ్ పద్మ గోవింద గిరి స్వామి, ఉప సర్పంచ్ స్వామి, మాజీ సర్పంచి పోర్ల బాలరాజ్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దారం శ్రీనివాస్,బీఆర్ఎస్ వి



మండల ప్రధాన కార్యదర్శి పడిగే లింగం, మనోజ్ గౌడ్, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు తేలు బాలయ్య, సొసైటీ అధ్యక్షుడు తేలు చంద్రం, సభ్యులు రమేష్, తేలు లక్ష్మణ్, గుడిపల్లి లింగయ్య, తేలుచంద్రం ఉన్నారు.

# పాఠశాలకు ప్రహరీ పనులు ప్రారంభించిన జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లో ప్రాథమిక పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణం పనులు మంగళవారం నాడు ప్రారంభించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య చేతుల మీదగా శంకుస్థాపన చేయడం జరిగింది ఈ కార్యక్రమం పాఠశాలలో విద్యార్థులకు చదవడం, విజ్ఞానం పెంపొందించడంపై దృష్టి పెట్టడం లక్ష్యంగా పెట్టుకుంది అని తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్, మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్, సర్పంచుల



ఫోరం మాజీ అధ్యక్షుడు సతీష్ కుమార్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మహంకాళి,ఉపా సర్పంచ్ రామకృష్ణ, మరియు మండల వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# భూసేకరణకై గ్రామసభ

హుస్నాబాద్, మేజర్ న్యూస్ : గౌరవెల్లి ప్రాజెక్టు కాలువకు సంబంధించి భూసేకరణకై మండలంలోని జనగామ గ్రామ పంచాయితీ కార్యాలయంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఇట్టి గ్రామ సభకు హుస్నాబాద్ రెవిన్యూ డివిజనల్



అధికారి రామ్మూర్తి, ఏసిపి సతీష్, తహసిల్దార్ అనంతరెడ్డి, కరుణ సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కొనుగోళ్లలో జాప్యం తగదు -డీఆర్డీఓ జయదేవ్ ఆర్య



బెజ్జంకి,సూర్యన్యూస్:వరిధాన్యం కొనుగోళ్లలో జాప్యం లేకుండా కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చూడాలని డీఆర్డీఓ జయదేవ్ ఆర్య అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి సన్నరకం వడ్ల కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా నిబంధనల మేరకు ధాన్యం తూకాలు చేపట్టాలని అయన నిర్వాహకులకు ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల్లో సన్నరకం వడ్లకు క్వింటాలుకు రూ.2300 మద్దతు ధరగా ధాన్యం డబ్బులతో పాటు ప్రభుత్వం రూ.500 బోనస్ జమ చేస్తుందని తెలిపారు.మద్దతు ధర పొందేందుకు రైతులు ధాన్యాన్ని నాణ్యతతో విక్రయానికి తీసుకురావాలని జయదేవ్ ఆర్య సూచించారు. ఏపిఎం నర్సయ్య,మండల వ్యవసాయ అధికారి సంతోష్,ఏఈవో రేణుక,సీసీ సారయ్య,వీఓఎ భారతి,లత రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భవిత కళాశాలలో రాజ్యాంగదినోత్సవ వేడుకలు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో రాజ్యాంగదినోత్సవాని ఘనంగా నిర్వహించడం



జరిగింది. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ బాలరాజు మాట్లాడుతూ దేశ ప్రజలకు స్వేచ్ఛ న్యాయం సమనత్వం సౌభాతృత్వం అందించి నేటికీ 75 సంవత్సరాలు పూర్తి అయిందని తెలియజేశారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఫలాలు ప్రజలందరికీ అందాలని ఆకాంక్షిస్తూ విద్యార్థిని విద్యార్థులకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భవిత కళాశాల డైరెక్టర్ మధుకర్ రెడ్డి, రాజు, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## టేక్మాల్ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు



టేక్మాల్ మేజర్ న్యూస్ . మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడీవో విట్టల్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహలకు పూలమాలలు వేశారు..ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ 1949 నవంబర్ 26 రాజ్యాంగం ఆమోదం పొందిన రోజు అని, భారతదేశానికి ఈరోజు పునాది పడిన రోజుగా పరిగణించవచ్చని,భారత దేశంలో రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కులతో దేశ ప్రజలు స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవిస్తున్నారని జిల్లా మైనారిటీ రైట్ ప్రొటెక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి యం ఏ సలీమ్ అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింత రవి, సీనియర్ అసిస్టెంట్ మాధవ చారి, కార్యదర్శి రాకేష్ , అధికారులు, నాయకుల తదితరులు పాల్గొన్నారు.

# శైలజ చిత్ర పటానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ విద్యార్థి విభాగం

సిద్దిపేట:మేజర్ న్యూస్: విద్యార్థుల ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యగానే భావించాల్సి ఉంటుందన్నారు జిల్లా అధ్యక్షులు రెడ్డి యాదగిరి.మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ కూడలిలో శైలజ ఫ్లెక్సీకి భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొమురం భీం ఆసిఫాబాద్ వాంకిడి గిరిజన బాలికల పాఠశాలలో గత నెల 31న కలుషితమైన ఆహారం తిని అనారోగ్యానికి గురై నిమ్స్ ఆస్పత్రిలో ఇరవై ఐదు రోజులుగా చావుతో పోరాడి సోమవారం సాయంత్రం శైలజ మరణించిందని ఆవేదన వ్యక్తం చేశారు.భారత రాజ్యాంగ దినోత్సవం రోజు ఇటువంటి సంఘటన జరగడం చాలా బాధాకరమని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి గత పదకొండు నెలల కాలంలో దాదాపుగా నలభై మూడు మంది విద్యార్థులు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యపు,అసమర్థత పాలన వల్ల చనిపోయారన్నారు.ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యగానే విద్యార్థి విభాగం భావిస్తుందని దీనికి కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని తెలిపారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సిద్దిపేట జిల్లా విద్యార్థి విభాగం పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.ఒకవేళ ఇలాంటివి



రాష్ట్రంలో పునరావృతం ఐతే కాంగ్రెస్ మంత్రులను,ఎమ్మెల్యేలను రాష్ట్రంలో తిరగనివ్వమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చిన్న కోడూరు మండలాధ్యక్షులు గుజ్జ రాజు,రూరల్ మండలాధ్యక్షులు బండి శ్రీకాంత్,సిద్దిపేట పట్టణ సమన్వయకర్త ఇరుగంటి రమేష్,ప్రశాంత్,సాయి చరణ్,వల్లెపు సంపత్,పడిగే లింగం,పిట్ల రాకేష్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వల్లంపట్లలో ఉపాధి హామీ పనులు ప్రారంభం



మద్దూర్/మేజర్ న్యూస్ : మండలంలోని వల్లంపట్ల గ్రామంలో మంగళవారం ప్రజా పాలన విజయోత్సవాలు రాజ్యాంగ అవతరణ దినోత్సవం సందర్భంగా పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఉపాధి హామీ పథకం ద్వారా కల్పించే పనులను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కూలీలు అధికారుల సూచనలు పాటిస్తూ పనికి తగ్గ వేతనం అందే విధంగా పనులు చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో 100 రోజులు పూర్తి చేసుకున్న ఉపాధి కూలీలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ బిక్షపతి, కారోబార్ వేణు ఉపాధి కూలీలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవం-ణలో విద్యార్థులు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి రాజ్యాంగ దినోత్సవం నేపథ్యాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### - జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి

మద్దూర్/మేజర్ న్యూస్ : ప్రభుత్వ పథకాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం మద్దూరు మండలంలోని సలాకపూర్ లింగాపూర్ గ్రామాలలో ఉపాధి హామీ పథకంలో మంజూరైన పశువుల పాక షెడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు మంజూరైన ఈ షెడ్లను అధికారులు నాణ్యతగా నిర్మించాలని నిర్మాణం పూర్తయిన లబ్ధిదారులకు బిల్లులు త్వరగా వచ్చే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్ శ్వేత, వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగిల్ల తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ దూల్మిట్ట మండల అధ్యక్షులు కోల సాయిలు, బిఆర్ఎస్ పార్టీ మద్దూర్ దూల్మిట్ట మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి, మాజీ జెడ్పిటిసి నాచగోని పద్మ వెంకట్ గౌడ్,



మాజీ వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలత మల్లేశం, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు వంగ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఊట్ల శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్లు ఎంపిటిసిలు అధికారులు ఏపీడి శ్రీనివాస్ గౌడ్, స్పెషల్ ఆఫీసర్ రాధిక, తహసిల్దార్ మధుసూదన్, ఈసీ పరశురాములు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

### రాజ్యాంగ అవతరణ దినోత్సవ వేడుకలు



మద్దూర్/మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజ్యాంగ అవతరణ దినోత్సవ వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ జె సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం పౌరులందరికీ సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటన విశ్వాసం స్వాతంత్రాన్ని కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ శ్రీనివాస్ అధ్యాపకులు అధ్యాపకేతరులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**-నాణ్యత ప్రమాణాలు పాటించని కూరగాయల కాంట్రాక్టు ను రద్దు చేయాలి**

**- ఉన్నతాధికారులు గురుకుల సంక్షేమ హాస్టల్ ను పర్యటించి పరిశీలించాలి**

కొండాపూర్ మేజర్ న్యూస్: సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం గిర్మాపూర్ గురుకుల పాఠశాలను ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పర్యటించి విద్యార్థులతో మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి అశోక్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న భోజనం పురుగుల అన్నం ఉడికి ఉడకని అన్నం పెడుతున్నారని దీంతో విద్యార్థులు అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు కూరగాయలు పుచ్చులు నాసిరకంగా ఉంటున్నాయని ఇటీవల విద్యార్థుల తల్లిదండ్రులు హాస్టల్ ముందు నాణ్యమైన ఆహారం అందించాలని ధర్నా చేసిన పరిస్థితి ఏమాత్రం మారలేదని ఉడకని అన్నం పురుగుల తో ఉన్న కూరగాయలు పెట్టడం సరికాదని అన్నారు ఇప్పటికైనా నాణ్యమైన భోజనం అందించాలని నాసిరకం కూరగాయలు తెచ్చి పెడుతున్న కూరగాయల కాంట్రాక్టర్ వెంటనే రద్దు చేయాలని భోజనం తయారు చేసే స్టీమ్ పాడై రోజులు గడుస్తున్న బాగు చేయడం లేదని వెంటనే బాగు చేయాలని విద్యార్థులకు సురక్షితమైన



మంచినీరు అందించాలని విద్యార్థులకు వండి పెట్టే ముందు హాస్టల్ సిబ్బంది భోజనాన్ని పరిశీలించాలని నాసిరకం భోజనం పెట్టడానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రతి గురుకుల పాఠశాల హాస్టళ్ళను ను ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యటించి ఎలాంటి అవకాతవకలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు అర్జున్ ప్రవీణ్ రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో ఘనంగా రాజ్యాంగదినోత్సవ వేడుకలు




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్: రాజ్యాంగదినోత్సవని పురస్కరించుకొని ఈరోజు మంగళవారం నాడు మారేపల్లి సాయికుమార్, కోలుకుందే మోహన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక బస్టాండు ఎదురుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చుక్కల నాగరాజు, కిష్టాపురం రాజు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజలకు స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం అందించి నేటికీ 75 సంవత్సరాలు పూర్తిచేసుకోవడం జరిగిందన్నారు. డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఫలాలు అందరికి చేరాలని వారు ఆకాక్షించారు. ఈ కార్యక్రమం లో మారేపల్లి రమేష్, నిజాంపురం మాణిక్ రావు, చందాపూర్ రాజు, పూల హాజీ, విట్టల్ రెడ్డి పాల్గొన్నారు.

# జెడ్పి సీఈవో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో అకస్మాత్తుగా తనిఖీ

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం దాతరపల్లి బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం జెడ్పి సీఈఓ ఎల్లయ్య, కలిసి ఎంపీడీవో శేషాద్రి పాఠశాలలో ఆహార పదార్థాలను పరిశీలించి పిల్లలను పిలిచి సమయానికి ఆహారం అందిస్తురా లేదా? తెలుసుకున్నారు, అలాగే పిల్లలకు మరుగుదొడ్లు, మూత్రశాలలు శుభ్రంగా ఉండే విధంగా సూచించారు, దాతర్ పల్లి ప్రధానోపాధ్యాయులకు అనురాధ పలు సూచనలు చేశారు, జెడ్పి సీఈవో ఎల్లయ్య పేర్కొన్నారు, ముఖ్యంగా వంటశాలను శుభ్రంగా ఉంచి పిల్లలకు మంచి భోజనం ఆహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టంగా విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపించాలని ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు సమయానికి ఆహారం అందించినట్లయితే నేటి బాలులే రేపటి పౌరులని తెలిపారు, తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో బాలుల గురుకుల పాఠశాలను లిమంత్రి పొన్నం ప్రభాకర్ రాకతో మారిన పరిస్థితిలి విషయం తెలిసింది కాబట్టి విద్యార్థులకు ఎలాంటి లోటుపాటలు రాకుండా పిల్లలను మంచిగా చూసుకోవాలని చదువు పట్ల మంచి మార్కులు వచ్చే విధంగా ప్రత్యేక దృష్టి



సాధించాలని చెడు అలవాట్లకు పాల్పడకుండా వారిపట్ల అప్రపృతంగా ఉండాలని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు,

## బీరప్ప బస్తిలో అస్తవ్యస్తంగా యుజీడి నిర్మాణ పనులు మాజీ వార్డు సభ్యుడు టి.భాస్కర్ ఆగ్రహం

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు బీరప్ప బస్తిలో అస్తవ్యస్తంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులు చేపడుతున్నారని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం బస్తీలో కొనసాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను మాజీ వార్డు సభ్యుడు భాస్కర్ స్థానికులతో కలిసి పరిశీలించారు.పనులు జరుగుతున్న తీరుపై అసహనం వ్యక్తం చేశారు. మిగతా చోట్ల జరుగుతున్న నిర్మాణ పనులకు వార్డులో జరుగుతున్న పనులకు పొంతన లేదన్నారు. చిన్న పైపులైన్లతో పనులు నిర్వహించడం జరుగుతుందని, సగం సగం డ్రైనేజీ లైన్లు వేయడం వల్ల వీటి ద్వారా భవిష్యత్తులో సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పనులను నాణ్యతగా చేపట్టి ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం అధికారులపై ఉందన్నారు. పాత లైన్ లో డ్రైనేజీ కలపడం పట్ల కాకుండా రోడ్డు మధ్యలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ ను స్థానిక ప్రజలు



విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బస్తీ వాసులు చాంద్ బీబీ, అనితా, పద్మ, పుష్ప, ప్రసాద్, రామకృష్ణ, లింగం, యాదయ్య, లేపు విజయ్, పాల్గొన్నారు.

## ముస్సిపాలిటీకి ఆస్తి పన్ను చెల్లించిన
### సుజన స్టిల్స్ యజమాన్యం



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని సుజన స్టిల్స్ పరిశ్రమ కు సంబంధించిన ఆస్తి పన్నును మంగళవారం మున్సిపల్ అధికారులకు చెక్కు రూపంలో అందజేశారు.ఈ సందర్భంగా ఆర్వో నర్సింలుకు పరిశ్రమ చెల్లించవలసిన 31,87,548 రూపాయలను చెక్కు రూపంలో అందించారు. పరిశ్రమ యాజమాన్యాలు సకాలంలో ఆస్తిపన్ను చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని ఆర్ఓ నర్సింలు కోరారు. కార్యక్రమంలో మేనేజర్లు మల్లికార్జున్, నిర్మలారెడ్డి, బిల్ కలెక్టర్లు మహబూబ్ అలి, అకౌంటెంట్ శ్రీకాంత్, మహేందర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## శక్తి స్వరూపిణి రేణుకా మాత అభిషేకం

కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం లో శక్తి స్వరూపిణి ఎల్లమ్మ తల్లి కి అభిషేక పూజలో పాల్గొన్నారు అర్చన నాగరాజు దంపతులు శక్తి స్వరూపిణి చల్లని తల్లి ఎల్లమ్మ తల్లిని దర్శించుకుంటే సర్వ పాపాలు తొలగిపోతాయని మ్యాదరి అర్చన నాగరాజు, మ్యాదరి యాదమ్మ విఠల్ దంపతులు కోరుకున్నారు. ఆది శక్తి పరాశక్తి అయినా ఎల్లమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాల నిస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 49 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా ప్రకాష్ పంతులు వేద మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గఫార్ మియా, డిప్యూటీ తహసీల్దార్ నాగవర్ధన్,



ఏపిఓ మహిపాల్ రెడ్డి , మాజీ సర్పంచ్ ఉమా రాజగౌడ్,రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్,లక్ష్మి నారాయణ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,దుర్గపతి,అనిల్, సత్య నారాయణ గౌడ్, సుధాకర్ గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ యూటర్న్ చేస్తుండగా ఆర్టీసీ బస్సు ఢీ

- బస్సు డ్రైవర్ దాసు తీవ్ర గాయాలు పరిస్థితి విషమం
- పదిమంది ప్రయాణికులు తీవ్ర గాయాలు





కుకునూరు పల్లి, మేజర్ న్యూస్: ట్రాక్టర్ యూటర్న్ చేస్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొన్నది ఈ ఘటన కుకునూరుపల్లి మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది.స్థానికుల వివరాలు ప్రకారం ట్రాక్టర్ రాజీవ్ రహదారిపై యూటర్న్ చేస్తున్న గా హైదరాబాద్ నుండి సిద్దిపేట వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు ఢీకొని,బస్సు డ్రైవర్ కొడకండ్ల గ్రామానికి చెందిన బ్యాగరి దాసు తీవ్రగాయలు,పరిస్థితి విషమం పది మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు కాగా హుటాహుటిన కుకునూర్ పల్లి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.వెంటనే 108 వాహనంలో గాయపడిన వారిని అంబులెన్స్ లో ప్రథమ చికిత్స అందిస్తూ సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు.

## కేజీవీబీ బాలికల పాఠశాలను సందర్శించిన కలెక్టర్

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని కేజీబీవీ. బాలికల పాఠశాలలో తనిఖీ చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్. పాఠశాలలో ని విద్యార్థులను నైపుణ్యాన్ని పరిశీలించిన కలెక్టర్. తొమ్మిదవ తరగతి విద్యార్థులు నైపుణ్యాన్ని పరిశీలించి స్కూల్లోని స్టోర్ రూమ్ వంటగది క్లాస్ రూమ్ నీ పరిశీలించారు. స్కూల్ యాజమాన్యానికి పిల్లల పట్ల తగు జాగ్రత్తలు వివరించారు నాణ్యమైన కూరగాయలు వాడాలని . కుళ్ళిపోయిన కూరగాయలు పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని కొత్తగా వచ్చిన బియ్యాన్ని పక్కన పెట్టి పాత బియ్యాన్ని వండి వడ్డించాలని వివరించారు . స్కూల్లో నీ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని బాత్రూం నీటుగా ఉంచుకోవాలని వివరించారు దోమలు క్రిమి కీటకాలు పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని. పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి పిల్లల్లోని మేధాశక్తిని పెంచాలని వివరించారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఓ రాధా కృష్ణ . డి మ్ హ్ ఓ.



మరియు ఎం ఈ ఓ సత్యనారాయణ. కొల్చారం పి హ్ సి డాక్టర్ రమేష్. ఎంపీడీవో. కృష్ణవేణి. ఎం ఆర్ ఓ. గఫర్ మియా. కస్తూరిబా స్కూల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

### ఉచిత పశు వైద్య శిబిరం

మెదక్ జిల్లా కొల్చారం మండలంలో ని అంశాలపల్లి గ్రామంలో నిర్వహించిన జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పశు వైద్య పశు సంవర్ధక శాఖ వారి సకాహాకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని కొల్చారం మండలంలోని అంసానిపల్లి గ్రామంలో పశువైద్యాధికారి వీరేశం ప్రారంభించారు వీరేశం గారు మాట్లాడుతూ పశువులలో అక్టోబర్ నవంబర్ నుంచి మార్చి వరకు బఫెలో బ్లీడింగ్ సీజర్ కాబట్టి ఈ టైంలో వాటికి ఎదుకు రావాలని సకాలంలో పశువులకు మందులు ఇవ్వడం వల్ల పశువుల యొక్క ఫలదీకరణ జరిగి రైతులకు మేలు జరుగుతుందని ఈ క్యాంపు ద్వారా తెలియజేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ గట్టయ్య వేణుగోపాల్ ఓ ఎస్ మహిపాల్ గోపాలమిత్ర సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డి



గోపాలమిత్ర ప్రవీణ్ శ్రీకాంత్ దీపక్ మానయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య సిబ్బందికి సన్మానం



బెజ్జంకి,సూర్యన్యూస్: ప్రజా పాలన,ప్రజా విజయోత్సవాలు,రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ మండల పరిధిలోని నర్సింహ పల్లి గ్రామ పంచాయతీ కార్మికులను శాలువ కప్పి సన్మానించారు.ప్రత్యేకాధికారి నాగరాణి,పంచాయతీ కార్యదర్శి మునీర్,మాజీ ఉప సర్పంచ్ కుంట హరికృష్ణ,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## టీపీసీసి అధ్యక్షుడిని కలిసిన జి.శ్రీనివాస్

సిద్దిపేట:మేజర్ న్యూస్: సంఘవిద్రోహశక్తులను ఏమాత్రం ఉపేక్షించేది లేదన్నారు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు సిద్ధిపేట పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు జి.శ్రీనివాస్.ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు.అనంతరం సిద్దిపేట పట్టణ,జిల్లా రాజకీయాల గురించి, తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై జి.శ్రీనివాస్ ను ఆరా తీశారు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్.జి.శ్రీనివాసుకు టిపిసిసి అధ్యక్షులు పలు రకాల సూచనలు చేస్తూ పేకాట, గుట్కా,గంజాయి,వ్యభిచారం వంటి సంఘ విద్రోహ కార్యక్రమాలను ఏ మాత్రం ఉపేక్షించేది లేదని ఎప్పటికప్పుడు ఎక్కడికక్కడ చట్టపరంగా తగు చర్యలు తీసుకునే విధంగా వ్యవహరించాలన్నారు.ఇది ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వమని ఈ ప్రజా



పరిపాలనలో అటు ప్రజలకు,ఇటు ప్రభుత్వానికి ఏమాత్రం హాని కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులపై ఉందన్నారు.